క్లుప్తంగా

పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలో గురువారం బీజేపీ సిద్ధాంతకర్త, అంత్యోదయ సృష్టికర్త, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. ప్రతాపవాడలోని శిశుమందిర్ పాఠశాల ఆవరణలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, మహ్మద్ అజార్, నాంపల్లి సుమన్, తూర్పాటి రాజశేఖర్, సురేష్, అనిల్ తదితరులున్నారు.

కల్వల ప్రాజెక్టుకు మరమ్మతు చేయించండి



బండి సంజయ్‌తో వీణవంక నాయకులు

వీణవంక: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మండలంలోని బీజేపీ నాయకులు కరీంనగర్‌లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వల ప్రాజెక్టుకు గండి పడి నీరు వృథాగా పోతోందని మరమ్మతులు చేయించాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సూచించారని వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేశ్‌గౌడ్, బూత్ నాయకులు కంకల సంతోష్, శ్రీనివాస్, బాపన్న, అమృత ప్రభాకర్ ఉన్నారు.

డాక్టరేట్ ప్రదానం

వీణవంక: మండలంలోని ఘన్ముక్కుల గ్రామానికి చెందిన కాయిత సతీశ్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. సోషియాలజీ విభాగంకు చెందిన సతీశ్ 'గొల్లకురుమాస్ సోషల్ హిస్టరీ, కాంటెంపరరీ స్టేటస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్–ఏ సోషియాలజికల్ స్టడీ ఆఫ్ పాలమూరు రీజియన్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై సమగ్ర పరిశోధన చేసినందుకు ప్రధాన పర్యవేక్షకులు డాక్టర్ మాధురి, సహపర్యవేక్షకుడు డాక్టర్ రామ్‌షెపర్డ్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. పాలమూరు ప్రాంత వలసల జీవనాన్ని పరిశీలించి ప్రస్తుత పరిస్థితులు, గ్లోబలైజేషన్, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ప్రభావాలను లోతుగా అధ్యాయనం చేసి ప్రశంసలు అందుకున్నాడు.

చెత్తాచెదారం తొలగింపు



జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట శివాలయంలో స్వచ్ఛతాహీ సేవాలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం చెత్తాచెదారం తొలగించారు. ఈసందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. పురాతన ఆలయాల్లో పరిసరాల శుభ్రతతో మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. పరిసరాల శుభ్రత పనుల్లో యువత భాగస్వాములు కావాలని, పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో చోరీ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం పెద్దమ్మతల్లి ఆలయంలో చోరీ జరిగింది. ముదిరాజ్‌లు తెలిపిన వివరాలు.. బుధవారం రాత్రి దొంగలు పెద్దమ్మ ఆలయం తాళం పగలగొట్టి, సీసీ కెమెరాల వైర్లు కట్‌చేసి అమ్మవారి మెడలోని రూ.లక్ష విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారని పోలీసులకు సమాచారం అందించారు.

నానో యూరియాపై అవగాహన సదస్సు

కరీంనగర్‌రూరల్: గోపాల్‌పూర్‌లోని రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో గురువారం ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ నానో యూరియాను లీటరు నీటిలో 4 మిల్లీమీటర్లు కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. నానో యూరియా, డీఏపీ వాడకంతో పంటల దిగుబడి పెరిగే అవకాశముందని తెలిపారు. నానో యూరియాపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మంద తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ ఆరె శ్రీకాంత్, సాయిని తిరుపతితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



పండుగకు ఎదురుచూస్తుంటాం



బతుకమ్మ పండుగ వస్తుందంటే మహిళలకు సంతోషం. మెట్టినింటికి వెళ్లిన ఆడబిడ్డలు పుట్టింటికి వెళ్లాలని పండుగ ఎప్పుడు వస్తుందని ఎదురు చూస్తుంటారు. బతుకమ్మను ఇంట్లో వారందరూ కలిసి రంగురంగుల పూలతో అందంగా పేర్చడం, సాయంత్రం వేళ వీధులు, చెరువుగట్ల వద్ద ఆడిపాడటం చాలా ఆనందంగా ఉంటుంది.

– సాయిరి విజయ చెంజర్ల, మానకొండూర్

తొమ్మిది రోజులు ఇళ్లంతా కళకళ



దసరా రోజుల్లో ప్రతిరోజు పండుగలాగే ఉంటుంది. బొడ్డమ్మ మొదలుకుని దేవి నవరాత్రోత్సవాలు ముగిసే వరకూ ఎంతో ఆనందంగా ఉంటుంది. చేను చెలకల్లో దొరికే తీరొక్కపూల సేకరణ, సేకరించిన పూలను పేర్చి బతుకమ్మ ఆటలు ఆడటం ఆడబిడ్డలకు మరిచిపోని ఆనందాన్నీ ఇస్తుంది. ఆడబిడ్డలు, పిల్లా పాపలతో ఇళ్లంతా కళకళలాడుతుంది.

– గసికంటి పోచమ్మ, మానకొండూర్

మహిళలకు పెద్ద పండుగ



బతుకమ్మ పండుగ రోజుల్లో మదినిండాకొత్త కొత్తగా ఉంటుంది. ఆడబిడ్డలకు కొత్త బట్టలు తీసుకోవడం, బతుకమ్మను పేర్చి,ఆడుకోవడం, పిండి పదార్థాలు తయారు చేసుకోవడం, పూజలు చేయడం ఎప్పుడూ కొత్తగా అనిపిస్తుంది. ఈ పండుగకు ఎక్కడెక్కడో ఉన్న ఆడబిడ్డలు ఒకదగ్గర చేరి బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకుంటారు. మహిళలకు ఇది చాలా పెద్ద పండుగ.

– వరహాల లిఖిత, దేవంపల్లి, మానకొండూర్



తిమ్మాపూర్: వాగేశ్వరిలో బతుకమ్మ సంబురాలు



తిమ్మాపూర్: అందంగా పేర్చిన బతుకమ్మలు

బతుకమ్మ సంబురాలు

తిమ్మాపూర్: మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలకు చైర్మన్ గంగ్ర శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగను కళాశాలలో ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మలను అందంగా పేర్చిన ముగ్గురికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీచైతన్యలో.....
మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చెర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి వేడుకలను ప్రారంభించారు. డీజే పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆడారు. వర్షం కారణంగా కొద్దిసేపు నిరాశకు గురైనా ఆ తర్వాత వర్షాన్ని లెక్కచేయకుండా ఆడిపాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ప్రసాద్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్టు కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ తెలిపారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు హుషారుగా ఆడిపాడారు. కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి ప్రభుత్వ



చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం పండుగ విశిష్టతను ప్రిన్సిపాల్ శశిధర్‌శర్మ వివరించారు. తెలంగాణ సంప్రదాయాలకు అద్దంపట్టేది బతుకమ్మ పండుగని పేర్కొన్నారు. వేడుకల్లో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌రూరల్: వేడుకల్లో కళాశాల డైరెక్టర్, మహిళా అధ్యాపకులు



తిమ్మాపూర్: శ్రీచైతన్యలో..



హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధి సిద్ధార్థనగర్‌లో నివాస గృహాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్ సెల్: 83330 04821

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

క్షీరాభిషేకం

హుజూరాబాద్: హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.30 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధికి రూ.వెయ్యికోట్లు కేటాయించాలని అసెంబ్లీలో వినిపించిన నాయకుడన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీచైర్ పర్సన్ గందె రాధిక, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

జమ్మికుంటలో..
పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాటం చేసి జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, మద్ది లావణ్యసంపత్, నాయకులు భోగం వెంకటేశ్, రామడుగు రవీందర్‌రావు, వార్డు అధ్యక్షులు పొన్నగంటి సందీప్, మంద రాజేశ్, ఎండీ సలీం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

జమ్మికుంట: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు, డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్‌కు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేశిని కోటి, ఎర్రం సతీష్‌రెడ్డి, పర్శరాం, సాయిని రవి, మాజీ కౌన్సిలర్లు మారపల్లి భిక్షపతి, ఎలగందుల స్వరూపశ్రీహరి, దేశిని రాధాసదానందం, శ్రీపతి నరేశ్, రావికంటి రాజు, పిట్టల శ్వేత రమేశ్, కూతాడి తిరుపతి, నాయకులు పాతకాల అనిల్, పంజాల అజయ్, చిన్నింటి నాగేందర్, దొడ్డి సదానందం, మైస రమేశ్, పాతకాల రమేశ్, సతీశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సన్మానం



సుధాకర్ చౌదరిని సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి: క్రిబ్‌కో నూతన చైర్మన్‌గా ఎన్నికైన సుధాకర్ చౌదరిని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. న్యూఢిల్లీలోని క్రిబ్‌కో కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సుధాకర్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సమావేశానికి మల్లారెడ్డి హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా క్రిబ్‌కో ద్వారా కరీంనగర్ జిల్లాకు ప్రత్యేకంగా యూరియా కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించారని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాస్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు స్వామిరెడ్డి, వుచ్చిడి మోహన్ రెడ్డి, సందీప్ రావు, తదితరులు పాల్గొన్నారు.



అ'పూర్వ' సమ్మేళనం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లిలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ప్రభుత్వ జెడ్పీపాఠశాల 1989–90 పదో తరగతి విద్యార్థులు ఒక్కచోట చేరి చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మిట్టపెల్లి మల్లేశం, ఉపాధ్యాయులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, తాటిపెల్లి ప్రభాకర్, రాఘవరెడ్డి, కమలాకర్‌స్వామి, భోజనపెల్లి రామానుజం, రామక మల్లినాథశాస్త్రి, పూర్వ విద్యార్థులు బైరి శ్రీనివాస్, కోల రవీందర్, విక్రమాచారి, రవి, రాంచంద్రం, భూమయ్య, స్వామి, పత్తెం సమ్మయ్య, దొడ్ల వెంకట్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు వినియోగించుకోవాలి

చిగురుమామిడి: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో హుస్నాబాద్ నుంచి మండలంలోని కొండాపూర్–నవాబుపేట–ఇందుర్తి–చిన్న ముల్కనూర్ మీదుగా కరీంనగర్ వెళ్లే ఆర్టీసీ బస్సును ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కోరారు. గురువారం ఉదయం ఇందుర్తిలో హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పర్శరాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్‌సింగ్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, పాల సంఘం అధ్యక్షుడు చింతపూల సాయన్న, డాక్టర్ రాజేందర్ పాల్గొన్నారు.



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి

సంతకాల సేకరణ



గోపాల్‌పూర్‌లో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

గన్నేరువరం: గన్నేరువరం నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై మండలంలోని చొక్కారావుపల్లె నుంచి ఖాజీపూర్ వరకు నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణాన్ని వేరే చోటుకు మార్చాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా హన్మాజిపల్లె, గోపాల్‌పూర్, మాదాపూర్ గ్రామాల్లో గురువారం ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. యాస్వాడ లేదా మైలారం నుంచి నిర్మిస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నలభై ఏళ్ల నుంచి ప్రజలు విద్య, వైద్యానికి ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని, బ్రిడ్జి నిర్మాణంతో ఇబ్బందులు తొలగనున్నాయని, ఆ దిశగా నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆయన కళ్లు సజీవం

జమ్మికుంట: పట్టణానికి చెందిన అయిత కంభంపాటి శ్రీనివాస్ (52)బుధవారం గుండెపోటుతో మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. వరంగల్ ఎల్‌వీపీ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఎల్‌వీపీ ఐ బ్యాంక్‌కు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ అభినందన పత్రం అందజేశారు. కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, వంగల రమేశ్, ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్ (ఫైల్)

అవయవ దానం

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన చిలువేరి రాజేశ్(38) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి అవయవ దానానికి తల్లిదండ్రులు ఆగయ్య, వజ్రమ్మ, భార్య సుష్మ అంగీకరించారని స్థానికులు తెలిపారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం

కరీంనగర్‌రూరల్: టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోందని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో క్షయ నివారణ విభాగం, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ చాంపియన్స్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టీబీ వ్యాధి లక్షణాలున్నట్లయితే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఇతరులకు వ్యాధి సంక్రమించదని సూచించారు. కరీంనగర్ జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు సహకరించాలని కోరారు. జిల్లా శిక్షణా మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ టీబీ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని టీబీ చాంపియన్‌గా ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో టీబీ చాంపియన్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తారని అన్నారు. 2025 నాటికి దేశంలో టీబీ వ్యాధి లేకుండా చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రభాకర్, ప్రతినిధులు వనిత, పారిజాతం, శ్రీను, రాజబోసు, ఆశావర్కర్లు, టీబీ చాంపియన్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

టీస్పార్క్ మెగా స్కాలర్‌షిప్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్: పదోతరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ట్రినిటి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అక్టోబర్ 12న కరీంనగర్‌లో టిస్పార్క్ పేరుతో మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పరీక్షలో ప్రతిభ కనబర్చి విద్యార్థులకు ఇంటర్‌తో పాటు జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ కోచింగ్‌తోపాటు రూ.49,99,999 విలువ గల స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రినిటి జూనియర్ కళాశాలల వివిధ బ్రాంచ్‌ల ప్రిన్స్‌పాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.





దుర్గాదేవి మండపాల్లో పూజలు

చొప్పదండి: పట్టణలలోని దుర్గాదేవి మండపాల్లో గురువారం కుమారి పూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చారు. మాతా యూత్‌క్లబ్ మండపంలో అమ్మవారికి గాజులు బహూకరించారు. అర్చకుడు సింహాచలం ప్రభాకరాచార్యుల ఆధ్వర్యంలో బాలికలు పూజలు చేశారు. కార్యక్రమంలో మాతా యూత్‌క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.